# ఆర్.కె.ఇంజనీరింగ్ కళాశాల లో నైపుణ్యాభివృద్ధి శిక్షణా శిబిరం..






**ఇబ్రహీంపట్నం-ఉదయతార :** ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు అక్టోబర్ 10 వ తారీకు నుంచి 14 వ తారీకు వరకు రీసెర్చ్ ఆర్టికల్ రైటింగ్ పై నేషనల్ లెవెల్ ఫ్యాకల్టీ డెవల ప్మెంట్ కార్యక్రమం నిర్వహించా రు. ముఖ్యఅతిథిగా డాక్టర్ శివరాజ్ మైదుర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ క్రీస్తు జయంతి కాలేజ్ బెంగళూర్ వారు కళాశాల అధ్యాపకుల యొక్క నైపు ణ్యాన్ని మెరుగుపరుచు కోవడం ఎలా, విద్యార్థులకు బోధించడంలో మెలకువలను నేర్పడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే రామకృష్ణయ్య మాట్లాడుతూ కళాశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఫ్యాకల్టీ విద్యార్థుల నేర్చుకుని విద్యార్థు ల యొక్క నైపుణ్యాన్ని వెలికి తీసి వారి జీవితంలో పరిశోధన నైపుణ్యాన్ని వెలిగితే విధంగా తీర్చిదిద్దాలని వారి వారి నిజజీవితంలో పరిశోధన యొక్క విశిష్టతను అవసరాన్ని ఆవశ్యకతను తెలియజేసే విధంగా ఉందని ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయడా నికి కళాశాల మేనేజ్మెంట్ మా వెన్నుదన్నుగా ఉండి నడిపిస్తు న్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ ఐ సాయిరాం మాట్లాడుతూ ప్రతి ఒక్క ఫ్యాకల్టీ నెంబర్ పరిశోధనా విభాగంలో నైపుణ్యతను కన బరుస్తూ ముందుకు వెళ్ళిన ప్పుడు మాత్రమే విద్యార్థుల యొక్క ఉజ్వల భవిష్యత్తును చూడగలమని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఫ్యాకల్టీ మెంబర్ ఇటువంటి మరెన్నో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులతో పాటు మా యొక్క భవిష్యత్తును మెరుగు పరుస్తున్నందుకు వారు కళా శాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఫ్యాకల్టీకి నైపుణ్యాభివృద్ధిని కలిగించిన డాక్టర్ శివరాజ్ మైదుర్ ని కళాశాల యాజమా న్యం ఘనంగా సన్మానించారు.